ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 19.04.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. మహిళా సాధికారత కోసం చేస్తున్న ప్రయత్నాలను తమ ప్రభుత్వం నిరంతరం కొనసాగిస్తుందని నిన్న రాత్రి జాతినుద్దేశించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రసంగంలో తెలిపారు.

2. ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు నుంచి రెండు రోజుల పాటు శ్రీలంకలో పర్యటిస్తారు.

3. ఇరాన్ నౌకాశ్రయాలపై అమెరికా విధిస్తున్న దిగ్బంధనాన్ని ఎత్తివేసే వరకు - హోర్ముజ్ జలసంధిని మూసివేస్తామని ఇరాన్ ప్రకటించింది.

4. ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి హైదరాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్ జట్టును 10 పరుగుల తేడాతో ఓడించింది.

---------------------------

**PM- ADDRESS**

పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోయిన నేపథ్యంలో కాంగ్రెస్ త సహా ఇతర ప్రతిపక్షాలను భారత మహిళలు ఉపేక్షించరని, తగిన రీతిలో గుణపాఠం చెబుతారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హెచ్చరించారు. నిన్న రాత్రి జాతిని ఉద్దేశించి ప్రసంగించిన మోదీ మహిళలకు క్షమాపణలు చెప్పారు. ప్రభుత్వం మహిళా సాధికారత కోసం చేస్తున్న ప్రయత్నాలను నిరంతరం కొనసాగిస్తుందని తెలిపారు.

మహిళా రిజర్వేషన్లను వ్యతిరేకించే పార్టీలు - పార్లమెంటులో, రాష్ట్ర అసెంబ్లీలలో మహిళల భాగస్వామ్యం పెరగకుండా అడ్డుకోలేవని స్పష్టం చేశారు. మహిళలను సాధికారత దిశగా నడిపించాలనే బిజెపి, ఎన్డీఏ సంకల్పం అచంచలంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. 'నారీ శక్తి వందన్ అధినియం' సవరణకు సంబంధించిన చట్టం ఆమోదం పొందడానికి అవసరమైన 66 శాతం ఓట్లను సాధించడంలో విఫలమైనప్పటికీ, దేశంలోని 100 శాతం మహిళల ఆశీస్సులు తమ ప్రభుత్వానికి ఉన్నాయని మోదీ అన్నారు.

**Byte- Narendra Modi**

తమ ప్రభుత్వానికి దేశ ప్రయోజనాలే ముఖ్యమని ప్రధానమంత్రి అన్నారు. అయితే, కొందరికి తమ పార్టీ ప్రయోజనాలే ముఖ్యమని, దీనివల్ల మహిళా సాధికారత, దేశ ప్రయోజనాలు రెండూ దెబ్బతింటున్నాయని విమర్శించారు. మహిళల ప్రయోజనాల కోసం ఉద్దేశించిన ఈ చట్టం వీగిపోయినప్పుడు కాంగ్రెస్, డీఎంకే, ఎస్పీ, టీఎంసీ వంటి పార్టీలు చప్పట్లు కొట్టడం, మహిళల హక్కులను కాలరాస్తూ బల్లలు చరచడం చూసి తనకు చాలా బాధ కలిగిందని మోదీ అన్నారు. ఇటువంటి ప్రతిపక్షాల ప్రవర్తన మహిళల ఆత్మగౌరవానికి తగిలిన దెబ్బ అని ప్రధానమంత్రి అభివర్ణించారు.

**Byte- Narendra Modi**

**NSD**

**-------------------------------**

**VP - SRI LANKA VISIT**

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు నుంచి రెండు రోజుల పాటు శ్రీలంకలో పర్యటిస్తారు. పర్యటనలో భాగంగా ఉప రాష్ట్రపతి శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిస్సానాయక, ప్రధానమంత్రి హరిణి అమరసూర్యతో చర్చలు జరపుతారు. అలాగే, ఇతర సీనియర్ నాయకులతోనూ, అక్కడ నివసిస్తున్న ప్రవాస భారతీయులతోను సమావేశం అవుతారు.

ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న ఉన్నత స్థాయి చర్చల నేపథ్యంలో జరుగుతున్న ఈ పర్యటన, ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. భారత ప్రాంతీయ విస్తరణలో భాగంగా చేపట్టిన 'విజన్ మహాసాగర్' 'నేబర్‌హుడ్ ఫస్ట్' విధానాల్లో శ్రీలంక ఒక కీలక భాగస్వామిగా కొనసాగుతోంది. ఇరు దేశాల మధ్య దీర్ఘకాలికంగా ఉన్న

సాంస్కృతిక, ప్రజల మధ్య సంబంధాలను పటిష్టం చేయడంతో పాటు, వివిధ రంగాలలో సహకారానికి ఈ పర్యటన దోహదపడుతుందని భావిస్తున్నారు.

**NSD**

**-------------------------**

**SOUTH KOREA PREZ VISIT**

దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ ఈరోజు భారత్ లో పర్యటించనున్నారు. ఆయన వెంట ప్రథమ మహిళ కిమ్ హీ క్యుంగ్, మంత్రులు, ఉన్నతాధికారులు, వ్యాపారవేత్తలతో కూడిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఉంటుంది. అధ్యక్షుడు లీజేకి భారత్‌లో ఇదే తొలి పర్యటన.

ఈ పర్యటనలో భాగంగా, ఓడల నిర్మాణం, వాణిజ్యం, పెట్టుబడులు, కృత్రిమ మేథ, సెమీకండక్టర్లు, కీలకమైన, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, ప్రజల మధ్య సంబంధాలు, సాంస్కృతిక మార్పిడి వంటి అనేక రంగాలలో ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేయడానికి అధ్యక్షుడు లీజే, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో చర్చలు జరుపుతారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**------------------------------**

**IRAN - US HORMUZ**

ఇరాన్ నౌకాశ్రయాలపై అమెరికా విధిస్తున్న దిగ్బంధనాన్ని ఎత్తివేసే వరకు - హోర్ముజ్ జలసంధిని మూసివేస్తామని ఇరాన్ ప్రకటించింది. అమెరికా కొనసాగిస్తున్న ఈ దిగ్బంధనం కాల్పుల విరమణ ఒప్పంద నిబంధనలను ఉల్లంఘించడమేనని ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ IRGC అభివర్ణించింది. జలసంధి వైపు వచ్చే ఏ నౌకనైనా శత్రు నౌకగా పరిగణిస్తామని, వాటిని లక్ష్యంగా చేసుకుంటామని హెచ్చరించింది.

కాగా ఇరాన్‌తో ఉన్న అన్ని సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యే వరకు నౌకాదళ దిగ్బంధనం అమలులో ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. జలసంధిలో కాల్పుల సంఘటనలు జరగడం, వాణిజ్య నౌకలు దెబ్బతినడం వంటి వార్తలతో పరిస్థితి

మరింత ఉద్రిక్తంగా మారింది. కాల్పుల విరమణ ఉన్నప్పటికీ ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. పరిస్థితి మరింత విషమించకుండా దౌత్యపరమైన ప్రయత్నాలు జరుగుతున్నాయి.

**NSD**

------------------------------

**WB CAMPAIGN**

బిజెపి అగ్రనేత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు పశ్చిమ బెంగాల్‌లోని బంకురా, పురూలియా, జార్ గ్రామ్ తో సహా ఇతర జిల్లాల్లో పార్టీ అభ్యర్థుల తరపున పలు బహిరంగ సభల్లో ప్రసంగిస్తారు.నరేంద్ర మోదీ తొలుత బంకురా జిల్లాలోని బర్జోరాలో జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు, ఆ తర్వాత ఇతర జిల్లాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. బిజెపి నాయకుడు, కేంద్ర మంత్రి **జె.పి. నడ్డా** ఈరోజు కూచ్ బెహర్, జల్పాయ్ గురి జిల్లాల్లో జరిగే ర్యాలీల్లో పాల్గొంటారు.

బిజెపి రాష్ట్ర ఇన్‌ఛార్జ్ **నితిన్ నబిన్** దక్షిణ దినాజ్‌పూర్ జిల్లాలోని బలూర్‌ఘాట్ టౌన్‌లో జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు, అనంతరం మాల్దాలో రోడ్ షో నిర్వహిస్తారు.

**NSD**

---------------------------

**TN-CAMPAIGNING**

ఈనెల 21వ తేదీతో తమిళనాడులో ఎన్నికల ప్రచారం ముగియనున్న నేపథ్యంలో అన్ని పార్టీల అగ్రనేతలు చివరి విడత ప్రచారం కోసం రాష్ట్రంలో ముమ్మరంగా పర్యటిస్తున్నారు.

ఈరోజు కేంద్ర హోంమంత్రి, బిజెపి నాయకుడు అమిత్ షా - ఎన్డీయే కూటమికి మద్దతుగా ఈరోడ్ జిల్లాలోని శివగిరిలో ప్రచారం చేస్తారు. అంతకుముందు, కూటమి విజయ అవకాశాలను మెరుగుపరిచేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రంలో పర్యటించారు.

కాగా కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఉత్తర జిల్లాల్లో ప్రచారం నిర్వహించారు. రాష్ట్రీయ జనతా దళ్ నాయకుడు **తేజస్వి యాదవ్** కూడా ప్రచార బరిలోకి దిగి, సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్ అభ్యర్థులకు మద్దతుగా కోయంబత్తూరు, తిరుప్పూర్, నీలగిరి ప్రాంతాల్లో

పర్యటించారు. మరోవైపు, ప్రేమలత విజయకాంత్ తరపున **కనిమొళి** వృద్ధాచలంలో ప్రచారం నిర్వహించారు.

**NSD**

**---------------------------**

**IPL CRICKET**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్ జట్టును 10 పరుగుల తేడాతో ఓడించింది. తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 194 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో చెన్నై సూపర్ కింగ్స్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 184 పరుగులు మాత్రమే చేయగలిగింది. హైదరాబాద్ బౌలర్లలో ఈషాన్ మలింగ మూడు వికెట్లు తీయగా, నితీష్ కుమార్ రెడ్డి రెండు వికెట్లు తీశారు. మలింగకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది.

నిన్న బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మరో మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది.

కాగా ఈరోజు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాలకు జరిగే మ్యాచ్ లో కోల్‌కతా నైట్ రైడర్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు తలపడతాయి. రాత్రి 7 గంటల 30 నిమిషాలకు చండీగఢ్‌లో జరిగే మరో మ్యాచ్ లో పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లు తలపడతాయి.

**NSD**

**------------------------------**

**SUDHIR** **MP-I**
**19.04.2026**
**PM- ADDRESS**

Prime Minister Narendra Modi warned the Congress and its allies that the women of India will severely punish them for "the sin of foeticide" after the opposition defeated a bill for women's reservation in Parliament and state assemblies. In an address to the nation last night, Prime Minister Modi apologised to the women, and said the government may have lost the vote but it will never give up its efforts to empower women. He further asserted that those parties opposing women's reservation will not be able to prevent the nation's women from increasing their participation in Parliament and the State Assemblies. He said, the BJP and NDA's resolve to empower women remains unwavering. Mr Modi said, as the legislation related to the amendment of the Nari Shakti Vandan Adhiniyam failed to secure the 66 percent of votes required to pass it, but the blessings of 100 percent of the nation's women are with his government.

**( Byte- Narendra Modi)**

The Prime Minister said that interest of the nation is of prime importance of his government. However, for some, party comes first, forcing both women's empowerment and the nation's interests to bear the consequences. He said, it was deeply painful to see that when this legislation in the interest of women was defeated, parties like Congress, DMK, SP, and TMC were applauding and by taking away women's rights, they were thumping their desks. The Prime Minister termed their act as a blow to the dignity and self-respect of women.

**( Byte- PM Modi)**

The Prime Minister emphasised that the Nari Shakti Vandan Amendment is the need of the hour and it was an effort to ensure balanced empowerment across all regions including North, South, East and West. He said, the legislation aimed to strengthen the voice of every state in Parliament, whether big or small, by increasing representation proportionately but this sincere effort was crushed by Congress and its allies.

**( Byte- PM Modi)**

In his address, the Prime Minister said, Congress spread the narrative that delimitation exercise would harm certain states but the NDA government made it clear from the very beginning that no state's share would be reduced and representation would not decline as Seats in States

would increase proportionately**.**

**( Byte- PM Modi)**

Prime Minister Modi said that Nari Shakti Vandan Amendment was aimed to finally grant women their long-pending rights, starting from the next Lok Sabha elections in 2029. He said, the legislation was a transformative effort to create new opportunities for women of 21st century India, to give them new wings to soar, and to remove obstacles from their path. He added that with a clear intent and honesty, it was a sacred effort to ensure that 50 percent of the country's population receive their rightful share and representation.

**( Byte - Narendra Modi)**

Mr Modi said, by opposing the legisaltion, Congress has proved itself to be an anti-reform party. He alleged that the Congress has always sat on every reform, stalling it and the work culture of the Congress is delaying, diverting and obstructing.

**<><> CB/PTI/Anand/Priya/Aman/0545**

**SUDHIR MP-I 19.04.26**

**SOUTH KOREA PREZ VISIT**

South Korean President Lee Jae Myung will pay a state visit to India, today. He will be accompanied by First Lady Kim Hea Kyung and a high-level delegation comprising ministers, senior officials, and business leaders. This will be President Lee's first visit to India.

The Ministry of External Affairs said that during the visit, President Lee will hold talks with Prime Minister Narendra Modi to strengthen bilateral cooperation across a wide range of areas, including shipbuilding, trade, investment, artificial intelligence, semiconductors, critical and emerging technologies, people-to-people ties, and cultural exchanges. The two leaders will also exchange views on regional and global issues of mutual interest. The Prime Minister will host a lunch in honour of the visiting dignitary.

President Lee will also meet President Droupadi Murmu. External Affairs Minister S. Jaishankar will call on the visiting dignitary.

India and South Korea share a multifaceted partnership rooted in ancient civilizational ties and shared values of democracy and the rule of

law. The visit underscores the commitment of both countries to further strengthen existing cooperation and expand collaboration in new and emerging areas.

**CB/Suparna/0424**

**SUDHIR MP-I 19.04.2026**

**WB CAMPAIGN**

Senior BJP leader and Prime Minister Narendra Modi will address several public meetings in support of party candidates in West Bengal in Bankura, Purulia, Jhargram and other districts on Sunday.

Prime Minister Modi will address a public meeting in Barjora in Bankura district followed by campaigns in other districts. BJP leader Union Minister JP Nadda will attend rallies in Coochbehar and Jalpaiguri districts on Sunday.

BJP president Nitin Nabin will address public meeting at Balurghat Town of Dakshin Dinajpur district followed by a road show in Malda on Sunday.<><><>

**CB/KALYAN LAHA/WB/MAIL/0435**

**SUDHIR MP-I 19.04.2026**

**TN-CAMPAIGNING**

In Tamil Nadu, with campaigning ending on April 21st, political rhetoric and verbal duels have reached their peak. Top leaders from all parties are visiting the state for a final push.

Today, Union Home Minister and BJP leader Amit Shah is scheduled to campaign in Sivagiri, Erode, to support the NDA alliance. Earlier, Prime Minister Narendra Modi visited the state to boost the alliance's prospects.

On the opposition side, Congress leader Rahul Gandhi campaigned in the northern districts. Tejashwi Yadav, leader of the Rashtriya Janata Dal, also joined the trail, campaigning in Coimbatore, Tiruppur, and the Nilgiris in support of the Secular Progressive Alliance. Meanwhile, Kanimozhi campaigned in Vridhachalam for Premalatha Vijayakanth.<><><>

**CB/Joy/Chennai/MAIL/0455**

**SUDHIR MP II 19.04.26**

## IPL CRICKET

In IPL cricket, Sunrisers Hyderabad defeated Chennai Super Kings by 10 runs at the Rajiv Gandhi International Stadium in Hyderabad last night. Put in to bat first, Sunrisers Hyderabad posted 194 for nine in their stipulated 20 overs, with 59-run innings each from Abhishek Sharma and Heinrich Klaasen. For Chennai, Anshul Kamboj and Jamie Overton picked up three wickets each. In reply, Chennai Super Kings could only manage 184 for eight in their 20 overs. For Hyderabad, Eshan Malinga picked up three wickets, while Nitish Kumar Reddy took two. Malinga was awarded the player of the match.

In an another match, Delhi Capitals defeated Royal Challengers Bengaluru by six wickets in a league match at the M. Chinnaswamy Stadium in Bengaluru yesterday. Chasing a target of 176, Delhi scored 179 for six with one ball to spare.

Today, Kolkata Knight Riders will take on Rajasthan Royals at the Eden Gardens in Kolkata at 3:30 PM, while Punjab Kings will face Lucknow Super Giants in Chandigarh at 7:30 PM.

**VISHAL/BAIG/CB/NET/0522**

**SUDHIR MP-II 19.04.26**

## IRAN - US HORMUZ

Iran has said the Strait of Hormuz will remain closed until the US blockade on Iranian ports is lifted. The Islamic Revolutionary Guard Corps (IRGC) described the continuing blockade by the United States as a breach of ceasefire conditions and warned that any vessel approaching the Strait would be considered hostile and could be targeted. The development follows a brief reopening of the Strait on Friday. However, US President Donald Trump said the naval blockade would remain in force until all issues with Iran are fully resolved. The situation has further escalated with reports of firing incidents in the Strait, including damage to commercial vessels. Tensions remain high despite a ceasefire, with diplomatic efforts underway to prevent further escalation.

**CB/BAIG/PTI/ANI/NET/0420**

**SUDHIR : PAWAN MP-II 19.04.2026**

**VP - SRI LANKA VISIT**

The Vice President of India, C. P. Radhakrishnan, is set to arrive in Sri Lanka today morning for a two-day official visit. During the visit, he is scheduled to call on Sri Lanka's President Anura Kumara Dissanayake and hold talks with Prime Minister Harini Amarasuriya. He will also engage with other senior leaders and members of the Indian diaspora.

The visit comes amid sustained high-level exchanges between the two countries and is expected to further strengthen bilateral ties. Sri Lanka remains a key partner in India's regional outreach, including its Vision MAHASAGAR and Neighbourhood First policy. The visit is being seen to reinforce long-standing cultural and people-to-people connections between the two neighbours, while providing fresh momentum to cooperation across sectors.

**DR. AHMED MUYEEN FAROOQI/COLOMBO/MAIL/0540 HRS**